క్లుప్తంగా

కంటి అద్దాలు పంపిణీ



కంటిఅద్దాలను అందజేస్తున్న దృశ్యం

సరుబుజ్జిలి: ప్రభుత్వం తీసుకొచ్చిన కంటివెలుగు కార్యక్రమం అవ్వాతాతలకు వరంలాంటిదని రావివలస సర్పంచ్ వండాన కృష్ణ అన్నారు. ఇటీవల జగనన్న సురక్ష కార్యక్రమంలో నేత్ర పరీక్షలు చేసుకున్న వారికి ప్రభుత్వం ఉచితంగా అందించిన కంటి అద్దాలను సోమవారం గ్రామంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశవర్కర్ కొమ్ము భవానీ, వలంటీర్లు వెంకటరమణ, హరి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పరిమితి పెంపుపై హర్షం



సరుబుజ్జిలి: లైవ్‌ను వీక్షిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సరుబుజ్జిలి: వైద్యానికి మరింత జీవంపోస్తూ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 25 లక్షల వరకూ పెంచడం హర్షణీయమని మండల ప్రత్యేక ఆహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ అన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పెంపు లైవ్ ప్రసారాన్ని మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం అధికారులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పీవీ మురళీమోహన్ కుమార్, వైద్యాధికారులు సంతోష్, జ్యోతిర్మయి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు వితరణ



కార్మికులకు చీరలు అందజేస్తున్న దృశ్యం

నరసన్నపేట: నరసన్నపేట మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కోరాడ గుప్త (సైకిలు షాపు గుప్త) వస్త్రాలను వితరణ చేశారు. వీటిని ఉత్తరాంధ్ర సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బూరల్లి శంకర్, వార్డు సభ్యుడు శివ, ఈవో నవర చిన్నారావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు గనగళ్ల శ్రీను ఉన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఈవోలు

సారవకోట: వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభ వెలుగుచూస్తోందని ఎంఈవో ఎంవీ రమణ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలస్థాయి పోటీలకు అన్ని పాఠశాలల నుంచి మూడు చొప్పున ప్రదర్శన తీసుకొచ్చారన్నారు. వీటిలో జిల్లాస్థాయికి మూడు ప్రాజెక్టులు ఎంపికైనట్టు పేర్కొన్నారు. దీంట్లో సారవకోట జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఒకటి, నవరబొంతు ఆశ్రమ పాఠశాల నుంచి రెండు ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. ఎంఈవో–2 భూలక్ష్మి, సారవకోట హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు సత్యారావు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సరుబుజ్జిలి: తమ సమస్యలను పరిష్కరించాలని సమగ్రశిక్షా అభియాన్‌లో (ఎస్ఎస్ఏ) పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు కోరారు. ఈ మేరకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఎస్ఎస్ఏ ఉద్యోగులు ప్లకార్డులతో సోమవారం నిరసన తెలియజేశారు.

కొత్తూరు: కొత్తూరులోని ఎంఆర్‌సీ కేంద్రంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎంఈవో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల జిల్లా సంఘం నాయకుడు కె.రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కొత్తూరు: శ్రీకాకుళంలో ఈ నెల 17 తేదీన నిర్వహించిన జిల్లాస్థాయి గణిత ప్రతిభ పరీక్షలతో పాటు క్విజ్ పోటీల్లో మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. బహుమతులు పొందిన విద్యార్థులు టి.ఉదయ్‌కుమార్, సాయిచరణ్ జస్వంత్‌లను సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం డీఎల్ నరసింహం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

గ్రామ సచివాలయాలతో సమూల మార్పులు

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- తోటాడలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులు చోటుచేసుకున్నాయని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. తోటాడ గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతికపరమైన కారణాలతో అర్హులైన లబ్ధిదారులు సంక్షేమానికి దూరం కాకుండా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ఉందనే విశ్వాసాన్ని ప్రజల్లో పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్ర ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మెట్ట శారద, ఎంపీటీసీ సభ్యురాలు తాండ్ర లక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు బెండి వెంకటరమణ, పార్టీ నాయకులు బెండి జయరాం, తాండ్ర ధనుంజయరావు, గురుగుబెల్లి నీలారావు, చేపాన కృష్ణ, గురుగుబెల్లి ప్రభాకరరావు, ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు, ఏవో మెట్ట మోహనరావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం వర్తింపు



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే కృష్ణదాస్
- చిక్కాలవలసలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

నరసన్నపేట: అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ప్రతీ గడపకూ సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చిక్కాలవలస సచివాలయ పరిధిలోని చిక్కాలవలస, కుద్దాం, మామిడివలస గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం, మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా.. అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. నాలుగున్నరేళ్లలో ప్రతిఇంటికీ సంక్షేమాన్ని చేరువ చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. కుద్దాం, మామిడివలసలకు చెందిన స్థానికులు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ సభ్యురాలు చింతు అన్నపూర్ణ, చిక్కాలవలస మాజీ సర్పంచ్ మొయ్యి లక్ష్మునాయుడు, పార్టీ నాయకులు చింతు రామారావు, రాజాపు అప్పన్న, పుట్టా ఆదిలక్ష్మి, సురంగి నర్సింగరావు, పోలాకి నర్సింహమూర్తి, బొబ్బాది ఈశ్వరరావు, మంతిన రాము, సగడాన రవి పాల్గొన్నారు.

నేడు బాలసీమలో..

బాలసీమ గ్రామంలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

21న విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



నరసన్నపేట:హెచ్‌ఎంలకు ట్యాబ్‌లను అందజేస్తున్న చేస్తున్న విద్యాశాఖాధికారులు



హిరమండలం: హెచ్‌ఎంలకు ట్యాబ్‌లు అందజేస్తున్న దృశ్యం

నరసన్నపేట: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీన మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేయనున్నట్టు ఎంఈవోలు యూ. శాంతారావు, పి.దాలినాయుడులు తెలిపారు. మండల వ్యాప్తంగా 654 మంది ఎనిమిదో తరగతి చదువుతుండగా మొదటి విడతలో 340 ట్యాబ్‌లు వచ్చాయని.. వీటిని పది స్కూళ్లకు చెందిన పిల్లలకు పంపిణీ చేస్తామన్నారు. ఈమేరకు ట్యాబ్‌లను ఆయా పాఠశాలల ప్రాధానోపాధ్యాయులకు సోమ వారం అందజేశారు. మరో 314 రావాల్సి ఉందని వీటిని నాలుగైదు రోజుల్లో ఆయా పాఠశాలలకు చేరుస్తామన్నారు. పంపిణీ ప్రక్రియను స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా నిర్వహించనున్నట్లు చెప్పార. కాగా గత ఏడాదిలో 618 మందికి ట్యాబ్‌లు పంపిణీ చేశామన్నారు.

330 ట్యాబ్‌ల మంజూరు

హిరమండలం: మండలానికి సంబంధించి ఎనిమిదో తరగతి విద్యార్థుల కోసం 330 ట్యాబ్‌లు మంజూరయ్యావని ఎంఈవోలుకె.రాంబాబు, టి.షణ్ముఖరావు తెలిపారు. వీటిని సోమవారం ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు అందించారు.

ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. మండలంలోని 13 పాఠశాలలకు వీటిని సరఫరా చేస్తామన్నారు. హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 79, కోమనాపల్లి యూపీ స్కూల్‌కు 12, గులుమూరు ఉన్నత పాఠశాలకు 30, అవలంగి పాఠశాలకు 33, తంప పాఠశాలకు 29,గొట్టా పాఠశాలకు 11, సుబలాయి పాఠశాలకు 18, కోరాడ కాలనీ పాఠశాలకు 24, మర్రిగూడ గిరిజన ఆశ్రమ పాఠశాలకు 9, హిరమండలం కేజీబీవీకి 42, భగీరధపురం పాఠశాలకు 15, అంబావల్లి పాఠశాలకు 14, పింద్రువాడ కాలనీ పాఠశాలకు 14 ట్యాబులు మంజూరయ్యాయన్నారు.

పిల్లలకు ఆటల పోటీలు



బహుమతులతో చిన్నారులు

ఆమదాలవలస: పట్టణంలోని హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ ఆవరణలో క్రిస్మస్ సందర్భంగా బాలబాలికలకు సోమవారం ఆట పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కుల,మతాలకు అతీతంగా ప్రపంచం యావత్తు జరుపుకునే ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా పిల్లలను ఆశీర్వదిస్తూ మంచి భవిష్యత్ కలగాలని ఆకాంక్షిస్తూ పాస్టర్ సామ్యూల్ అరుణ్‌కుమార్ ప్రార్థనలు చేశారు. పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు అరుణ్‌రాజ్, అహరోన్‌రాజ్, గౌతమ్, సంసోన్, పేతురు బొర్నోమహేష్, స్వాతి పాల్గొన్నారు.

రూ.93.94 లక్షలతో కేజీబీవీ అభివృద్ధి పనులు



నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు

పాతపట్నం: పాతపట్నం ఆల్‌ఆంధ్ర రోడ్డు సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాడు–నేడు రెండవ విడతలో రూ.93.94 లక్షలతో ఎనిమిది అదనపు తరగతి గదులు మంజూరైయ్యాయని ఐటీడీఏ డీఈఈ శిమ్మన్న తెలిపారు. ఈ ఏడాది కేజీబీవీలో ఇంటర్ కూడా నిర్వహించడంతో అదనపు తరగతి గదులను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో ఇటీవల పనులు శరవేగంగా సాగుతున్నారు.

నాటుకోళ్ల యూనిట్ల పంపిణీ



కోళ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

పోలాకి (నరసన్నపేట): స్వయంశక్తి సంఘాల మహిళల్లో ఆర్థికాభివృద్ధి కలిగించాలనే ఉద్దేశంతో అందజేస్తున్న నాటుకోళ్ల యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం వద్ద పోలాకి మండలానికి మంజూరైన 43 కోళ్ల యూనిట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తూ వారికి అండగా నిలుస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మహిళలు అందరూ అండగా ఉండాలని కోరారు. ఏపీఎం రాజారావు మాట్లాడుతూ.. మండలానికి 43 యూనిట్లు మంజూరైనట్టు చెప్పారు. ఒక్కో యూనిట్ ఖరీదు 3,970 రూపాయలన్నారు. ఒక్కో యూనిట్‌లో 11 కోళ్లు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరారవు, ఏసీ కొండలు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగి నాయుడు, పార్టీ నాయకుడు కణిత కృష్ణారావు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామికి పూజలు



పాతపట్నం: స్వామికి పూజలు చేస్తున్న భక్తులు



కొత్తూరు: స్వామివారికి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



నరసన్నపేట: గొట్టిపల్లి సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద క్యూలో భక్తులు



నరసన్నపేట: మబగాంలో స్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్



సరుబుజ్జిలి: పూజల్లో పాల్గొన్న భక్తులు

సరుబుజ్జిలి: సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. పురుషోత్తపురం అయ్యప్పస్వామి ఆలయంలో షష్టి పూజలను వైభవంగా నిర్వహించారు. వేదపండితులు ఆరవెల్లి భాస్కరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి క్షీరాభిషేకాలు, విభూతి అర్చనలు, సహస్రనామార్చనలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు మురపాక రాంబాబుశర్మ, కమిటీ సభ్యులు మొదలవలస మల్లేశ్వరరావు, పొన్నాడ రాము, సనపల నర్సింగరావు, పైడి లక్ష్మీనారాయణ, బిర్లంగి సింహాచలం, కిల్లి శ్యామలరావు, నర్సింగరావు, పోలినాయుడు,పైడి సన్యాసప్పారావు పాల్గొన్నారు.

కొత్తూరు: సుబ్రహ్మణ్యస్వామి షష్టిని పురస్కరించుకుని పారాపురంలోని శ్రీవల్లిదేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పూజలు జరిగాయి. శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామిలకు వైభవంగా కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణదాత ఉన్న కామేశ్వరరావు, విజయకుమారి, ప్రదీప్‌కుమార్, నగీవ దంపతులచే కల్యాణాన్ని జరిపారు. హోమాలు, పంచామృతాభిషేకాలు శాస్త్రోక్తంగా చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

నరసన్నపేట: నరసన్నపేట, పోలాకి మండలాల్లో సుబ్రహ్మణ్య షష్టిని భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నరసన్నపేట, గొట్టిపల్లి, మబగాంలో ఉన్న ఆలయాల వద్ద ప్రజలు సుబ్రహ్మణ్య స్వామికి పెద్ద సంఖ్యలో పూజలు చేశారు. మబగాంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పాల్గొన్నారు.

పాతపట్నం: పాతపట్నం మహేంద్రతనయ నది తీరాన ఉన్న నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. తెల్లవారుజామునుంచే భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, అష్టోత్తర పూజ, సహస్రనామ అర్చన, స్వామి కల్యాణాన్ని అర్చకులు బుజ్జి స్వామి నిర్వహించారు. పాతపట్నం, పర్లాకిమిడికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో దుప్పట్లు పంపిణీ



గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన తులసీవరప్రసాద్

ఎల్.ఎన్.పేట: ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ముందస్తుగా మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి, కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాద్ కొత్తవలస, కొత్తగూడ, గోలుకుప్ప, జమ్మయిగూడ గ్రామాల్లో గిరిజనులకు దుప్పట్లను అందజేశారు. గిరిజన సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చిన సీఎం జగన్‌కు వచ్చే ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. గిరిజనులకు పోడు పట్టాలు, బ్యాంకు రుణాలు, రైతు భరోసా ఇచ్చిన జగనన్నకు గిరిజనులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు స్థానిక పార్టీ నాయకులు బచ్చల చిన్నయ్య, పారశిల్లి గణపతిరావు, చింతాడ రాము, బొడ్డేపల్లి సన్యాసిరావు, కొమనాపల్లి విశ్వనాథం, పల్లి వెంకటరావు, కొవిలాపు సంజీవరావు, పడాల వెంకటకృష్ణ, రేగాన తిరుపతిరావు, టొంపల గోపి ఉన్నారు.

వివాదాస్పద స్థల పరిశీలన



వివరాలు తెలుసుకుంటున్న సీఐ ప్రసాదరావు

నరసన్నపేట: స్థానిక బజారు వద్ద ఉన్న వివాద బోర్డు బంగ్లా స్థలాన్ని నరసన్నపేట సీఐ బూర ప్రసాదరావు సోమవారం పరిశీలించారు. ఎంపీడీవో బి.మధుసూదనరావు, స్థలంపై రిజిస్ట్రేషన్ హక్కులు ఉన్నాయంటున్న గోవిందరావులతో మాట్లాడారు. ఎవరెవరి వద్ద ఎటువంటి హక్కు పత్రాలు ఉన్నాయని సీఐ అడిగారు. ఈ స్థలం తాము కొనుగోలు చేశామని దీనికి సంబంధించిన డాక్యుమెంట్లు ఉన్నాయని గోవిందరావు చెప్పారు. అప్పట్లో కలెక్టర్, డీఆర్‌వోలు రికార్డులు పరిశీలించి తమకు అనుమతి ఇచ్చారని అన్నారు. సుడా కూడా భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చిందని సీఐకి వివరించారు. దీనిపై కోర్టులో కేసు నడుస్తోందని అన్నారు. అధికారులు నిర్మాణాలను అడ్డుకోవడం సరైంది కాదని సీఐకి వివరించారు. ఎంపీడీవో బి.మధుసూదరావు, ఈఓపీఆర్‌డీ రామకృష్ణారావులు మాట్లాడుతూ.. గోవిందరావు పేరున ఉన్న స్థలం ఇది కాదని, వాళ్ల ఖాళీ స్థలం ఉన్నట్లు రిజిస్ట్రేషన్ పత్రాలు చూపుతున్నారన్నారు. ఈ స్థలంలో పాత ప్రభుత్వ భవనం ఉండేదని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ స్థలం అని సీఐకి వివరించారు. దీనికి సంబంధించిన ఆధారాలు ఉంటే చూపాలని సీఐ కోరగా తహసీల్దార్ వద్ద నుంచి తీసుకొచ్చి చూపుతామని తెలిపారు. ప్రస్తుతం ఈ స్థలంపై ప్రైవేటు వ్యక్తులు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో.. సీఐకి కోరగా వారి వద్ద కోర్టు ఆర్డర్ ఉందని తాను ఏమీ చేయలేనని అన్నారు. కోర్టు నుంచి ఆర్డర్ తీసుకొని వస్తే పరిశీలిస్తానని హామీ నిచ్చారు.

అభివృద్ధి ప్రదాత సీఎం జగన్



నరసన్నపేట: జమ్ములో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మురళి తదితరులు



కొత్తూరు: నేరడిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



పొందూరు: నందివాడలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి ప్రదాతని ప్రజాప్రతినిధులు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని పలు గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు.

క్వారీ పనులు అడ్డగింతపై ఫిర్యాదు



స్పందనలో ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్ తదితరులు

మెళియాపుట్టి: మండలంలోని పద్ద గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న కొండపై గ్రానైట్ క్వారీ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చినా.. గ్రామ పంచాయతీకి సంబంధంలేని టీడీపీ నాయకులు అడ్డుకోవడం తగదని సర్పంచ్ రామచంద్రమజ్జి అన్నారు. ఈ మేరకు శ్రీకాకుళంలో సోమవారం జరిగిన కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేశారు. పద్ద రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 01లో ఉన్న కొండపై గ్రానైట్ తవ్వకాలకు 1119/2023తో టెక్కలి మైనింగ్ ఏడీ అనుమతులు మంజూరు చేశారన్నారు. గ్రామస్తుల సమక్షంలో తీర్మానం ద్వారా అంగీకారం తెలిపామన్నారు. జలక లింగుపురం సర్పంచ్, ఆమె భర్త మరికొందరు టీడీపీ నేతలు అడ్డుకోడం ద్వారా పద్ద గ్రామానికి జరగనున్న లబ్ధి, యువతకు ఉపాధి ఆగిపోయాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు న్యాయం చేయాలని కోరారు. అధికారులను కలిసిన వారిలో నీలాంబర్ మజ్జి, బిరోసేన్ బిసై, పద్మనాభ మజ్జి, ఖగపతి మజ్జి, సంతోష్ మజ్జి, మోహన్ జెన్నా ఉన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

కొత్తూరు: ఆకులతంపర గ్రామంలో ప్రబోధసేవా సమితి, హిందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై సోమవారం ప్రచారం చేశారు. వేదిక ప్రతినిధి జనార్దనరావు మాట్లాడుతూ.. మార్గశిర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని భవగద్గీత ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ప్రచారంలో కమిటీ సభ్యులు లక్ష్మీకుమారి, తాతయ్య, భాస్కరరావు, శంకరరావు ఉన్నారు.